## 2004-2005 నవగ్రహ సంచార భాష్యాలు
### జరగబోవు సంఘటనలు

1. నకిలీ అనుకరణలు, పైరసీలు, బోగస్‌లు అన్ని హద్దులూ దాటిపోతాయి. నకిలీ మనుషులు ప్రత్యక్షం.
2. సామాన్యులకు అందని బియ్యం ధర. (ఈ జోస్యంలో ఈ సంవత్సరం కూడా మార్పు లేదు. గత సంవత్సరం చెప్పినదే)
3. తెలంగాణా రాష్ట్రసమితి కీలకపాత్ర.
4. సజ్జలు, జొన్నలు ఆదుకోవాల్సిన స్థితి సంభవం.
5. కుల, మత, వర్ణ విచక్షణలు సభ్య సమాజానికి పెను సవాళ్ళు.
6. భూగర్భ సంపదలు, సహజవాయు నిక్షేపాలు-ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి-నూతన ఆశలు. ఎండాకాలం-నిప్పలు కురిపిస్తుంది.
7. కరువు కోరల్లో కర్నాటక. ప్రశాంత కర్నాటక అల్లకల్లోలం.
8. ప్రయివేట్ రంగం విస్తరణ - ప్రభుత్వరంగ సంస్థలు మూత. (మార్పులేని జోస్యం)
9. రానున్నది ప్రయివేట్ రంగ సామ్రాజ్యం.
10. వెనుకబడిన తరగతులు, ఇతర నిమ్న వర్గాలవారి పోరాటాలు అధికం.
11. సజ్జలు, రాగులు, జొన్నలకు మంచి రోజులు. మొక్కజొన్న చింపిరి కండెకాదు. చిరుతిండీ కాదు. జనజీవనంలో భాగం అవుతుంది. సామాన్య జనం బతుకు దెరువు మరింత భారం.
12. కేంద్రంలో రాజకీయ అస్థిరత-లోక్‌సభకు మరోసారి ముందస్తు ఎన్నికలు
13. శ్రీ ఎ.కె. ఆంటోని గత వైభవం కోల్పోతారు. ప్రతికూల ఫలితాలు కొంతకాలం.
14. ఎన్నికల కమీషనర్ జె.యమ్.లింగ్డో శేషన్‌ను మించి గజగజ లాడిస్తారు. (పదవిలో ఉన్నంత వరకు)
15. ములాయం ప్రమాణ స్వీకారోత్సవ ముహూర్తం బాగా లేదు. అది దుర్ముహూర్తంతో సమానం.
16. ప్రింటింగ్ ఖర్చులు, కాగితం ఖరీదు ఆకాశాన్ని దాటి నక్షత్రాలని చేరుకుంటుంది.
17. ఉల్లిపాయ కోనకుండా, కోయకుండా కన్నీరు తెప్పిస్తుంది.
18. ఇంట్లో తులసిచెట్లు పెంచండి. శుభప్రదం. ఆరోగ్యం.
19. వంద వాస్తు దోషాలు ఒక్క తులసి చెట్టుతో సమానం కావు.
20. మురికి బట్టిన వస్త్రాన్ని ఉతికి బాగుచేసుకుంటే అందంగా సౌకర్యంగా ఉంటుంది. వస్త్రమే లేనప్పుడు ఇక బాగుచేసేదేముంది. జాతకం వస్త్రం లాంటిది. దాన్ని బాగు చేసే ప్రక్రియే వాస్తు వంటిది. జాతకం బాగున్నవాళ్ళకు వాస్తు. జాతకం బాగా లేనివారికి వాస్తు వల్ల ఉపయోగం రాదు. గోచీకి ఇస్త్రీ దేనికి?
21. ఉల్లి, వెల్లుల్లి, బంగాళదుంపలు గృహోపకరణాలు సామాన్యులకు అందనంత ఎత్తులో ఉంటాయి.
22. ఐ.టి. పరిశ్రమలకు ఆశాకరమైన రోజులు.
23. తమిళనాడు లోక్‌సభ ఎన్నికల్లో డి.ఎమ్.కె. ముందంజ.
24. వెనుకంజలో నవీన్‌పట్నాయిక్ జయలలిత, షిండే (మహారాష్ట్ర ముఖ్యమంత్రి) గ్రహస్థితి. శ్రీలంకంలో భీభత్సకాండ ప్రపంచాన్ని కుదిపివేస్తుంది. దక్షిణ భారతంలో జననష్టం-అల్లకల్లోలాలు, తుఫానులు, ముఖ్యపట్టణంలో భూకంపం.(ఆంధ్రప్రదేశ్)
25. తుఫానుల వల్ల తీవ్రనష్టం. ఆంధ్ర, ఒరిస్సా, పశ్చిమబెంగాల్‌లకు ఎక్కువ తాకిడి.
26. దోపిడీ దొంగల వీర విహారం -ధన-మాన-ప్రాణ రక్షణకు సంకట కాలం.
27. చక్కెర ధర పెరుగుతుంది. పెనుసమస్య అవుతుంది.

28. నాటి అధికారులే - నేటి అభ్యర్థులు. నేటి అధికారులే - రేపటి అభ్యర్థులు.
29. పసుపు, బంగారం, వెండి కంచు, స్టీలు ధరలు పెరుగుదల.
30. మరింత గట్టిపడనున్న సిమెంట్. (గత సంవత్సరంలో చెప్పిన జోస్యంలో మార్పు లేదు)
31. ఎలక్ట్రానిక్ వస్తువుల అమ్మక మాయాజాలాలు ఆశ్చర్యం కలిగిస్తాయి.
32. పుంజుకోనున్న చేనేత పరిశ్రమ. (స్వల్పంగా)
33. వికెట్స్ తీయనున్న అంపయిర్స్.
34. అధికారిక దారి దోపిడీలు అధికం అవుతాయి. (టోల్ గేట్స్).
35. ఇల్లు కట్టడం సాహసకృత్యం అవుతుంది. (హిమాలయాలు ఎక్కినంత)
36. స్థలం కొనుక్కోవడం గొప్పకాదు. కాపాడుకోవడమే కష్టము. (ఆంధ్రప్రదేశ్)
37. మరణ శిక్షలకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాపిత చర్చ.
38. నకిలీలు పైరసీలు సర్వవ్యాపితం. కనిపెట్టిన వాళ్ళకు కళ్ళనీళ్ళు. పైరసీకారులకు జలకాలాటలు.
39. ఐ.టి.రంగానికి అనుకూల కాలం.
40. న్యూజిలాండ్ ప్రధానిగా హెలెన్ తిరిగి ఎన్నిక.
41. టోనీబ్లేయర్ గ్రహస్థితి బలహీనం. సాంకేతిక పరమైన ఇబ్బందులు ప్రపంచవ్యాపిత విమర్శలు. అధికార వియోగం.
42. అరాఫత్ కఠినమైన సవాళ్ళను ప్రతికూల గ్రహస్థితిని ఎదుర్కొంటారు. మన దేశంతో సహా చాలా దేశాల నైతిక మద్ధతు లభిస్తుంది.
43. కేంద్రంలో అస్థిర ప్రభుత్వం.
44. ప్రచండ ఎండాకాలం ఫిబ్రవరి నుండే ఎండలు ప్రారంభం. (2004)
45. కేంద్ర రాజకీయాలలో ములాయంసింగ్ కీలక పాత్ర.
46. కరివేపాకు, బెండకాయలు, దుంపకూరలు, ఆకుకూరల ధరలు అందుబాటులో వుండవు.
47. రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ప్రతికూల కాలం. (కొద్దిరోజులు)
48. బంజరుభూములు బంగారు భూములవుతాయి.
49. రైళ్ళు-పట్టాల మీద నడవడం కష్టం. నడిస్తే అదృష్టంగానే చెప్పాలి. రైలు ప్రయాణాలు సాహసకృత్యాలే. గత సం॥ చెప్పిన ఈ ఫలితంలో మార్పు లేదు.
50. గూడ్సు రైలు ప్రమాదాలు -సంచలనం విషాదం కలిగిస్తాయి.
51. మాయావతి బిజెపిని ఇబ్బందిపాలు చేయడం ఖాయం.
52. ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోనున్న జయలలిత.
53. ఆంధ్రప్రదేశ్‌లో ఎత్తులు అయోమయం, పొత్తులు గందరగోళం.
54. స్త్రీలు రాజకీయాల్లో, క్రీడల్లో, వైజ్ఞానిక రంగాల్లో గొప్పగా రాణిస్తారు.
55. క్షత్రియులు అనేక రంగాల్లో ప్రముఖ స్థానం ఆక్రమిస్తారు.
56. సద్దాం హుస్సేన్‌కు మరణశిక్ష పడదు.
57. బిన్‌లాడెన్‌ను పట్టుకోవడం అమెరికా వల్ల కాదు.
58. ఆయుర్వేద వైద్యానికి స్వర్ణయుగం - నకిలీ వైద్యులు స్వర్ణయుగంలో రాక్షసులు.
59. మూలికారంగం బంగారు బాటలో నడుస్తుంది - నకిలీ మూలికలు విజృంభణ కూడా తప్పదు.
60. పౌల్ట్రీలు, చేపలు, రొయ్యల వ్యాపారాలు వెనుకంజలో ఉంటాయి. (ఆక్వా కల్చర్)
61. పురాతన వస్తుసంపద సముద్రాలు దాటిపోతుంది.
62. మద్యం మత్తులో జనం చిత్తు - మద్యపాన వినియోగం అత్యధికం.
63. వేర్పాటు రాష్ట్ర ఉద్యమాలు దేశవ్యాపితంగా బలం పుంజుకుంటాయి.
64. కోస్తా ఆంధ్ర, గుంటూరు కృష్ణా ప్రకాశం ఉభయ గోదావరి జిల్లాలలో పొలాలు, స్థలాల ఖరీదు ఊహకందనంత పెరుగుతుంది.

65. బ్యాంకింగ్ మోసాలు యధాతథంగా కొనసాగుతాయి.
66. తీవ్రవాద చర్యల వల్ల అమెరికాకు నష్టం జరుగుతుంది.
67. సెంట్రల్ అమెరికాకు ప్రత్యేక జాగ్రత్తలు అవసరమయ్యే స్థితి సంభవం. (భూకంపం, తీవ్రవాద చర్యలు)
68. రాగులు పేదల ఆహారం కాదు. (ఋజువగుతుంది)
69. పరపతి కోల్పోనున్న వసుంధరారాజీ, ఉమాభారతి.
70. శ్రీమతి సోనియాగాంధి గ్రహస్థితి బాగుంది. భద్రతాపరమైన జాగ్రత్తలు విశేష సూచన.
71. దేశంలో నూతన రాజకీయ నామకరణాలు, తిరోగమనంలో భారతీయ జనతా పార్టీ.
72. కరెంటు సమస్యలు, నీటి సమస్యలు అధికం. గత సం॥ జోస్యంలో మార్పు లేదు.
73. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు కంటక కాలం. (ఆంధ్రప్రదేశ్)
74. ప్రకృతి భీభత్సాల వల్ల సౌత్ అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాకు నష్టం-అగ్ని జ్వాలలు, మంచు తుఫానులు-ముప్పేటదాడి.
75. మాయావతి ప్రతిజ్ఞలు బిజెపికి శాపాలు.
76. ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాల అభివృద్ధి ఆశాజనకం-ప్రశంసనీయం.
77. టూరిజం, సామాజిక వనాలు, రోడ్లు భవనాలు అభివృద్ధి.
78. నిజమైన నేరస్థులు-అన్ని బంధాలనుండీ తప్పించుకుంటారు.
79. ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, బిజెపి వెనుకంజ.(లోక్‌సభ ఎన్నికల్లో)
80. అస్సాంలో ఆగని అశాంతి-పరపతి కోల్పోనున్న కాంగ్రెస్.
81. బిజెపికి బలం-అయోధ్య- కాంగ్రెస్‌కు బలం-కమ్యూనిస్ట్‌లు.
82. నమ్మదగని రాజకీయ నాయకునిగా ములాయంకు ముద్ర. కేంద్ర రాజకీయాలలో కీలకపాత్ర.
83. పోటా వంటి కఠిన చట్టాలు పదును కోల్పోతాయి.
84. బిజెపి ప్రధాన నాయకుల గెలుపు-అనుమానాస్పదం-ఉత్తర భారతం.
85. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి లోక్‌సభ స్థానాలు సాధించడంలో తన ఉనికిని కోల్పోతుంది.
86. జాతీయ రాజకీయాల్లో ప్రభావం చూపనున్న హెచ్.డి. దేవగౌడ. (ఆరోగ్యపరమైన జాగ్రత్తలు సూచన)
87. ప్రత్యేకాంధ్ర నినాదం ప్రారంభం.
88. మే 4వ తేదీన ఏర్పడే చంద్రగ్రహణం అమెరికాకు ప్రతి కూలం - తీవ్రవాద చర్యల వల్ల నష్టం.
89. ఉత్తర భారతాన్ని కుదిపేయనున్న భూచలనాలు. భూ ప్రకంపనల్లో జనులు సతమతం. (గత 20 సం॥లు కన్నా అధికంగా)
90. దేశంలో రాష్ట్రంలో బలపడనున్న కమ్యూనిస్ట్ పార్టీలు.
91. ప్రశ్నాపత్రాల లీకేజి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తుంది (2004).
92. స్వాతంత్ర్యం వచ్చిన తదుపరి ఏ ఎన్నికల్లో చూడని విడ్డూరాలు - దురదృష్టకర అధ్యాయాలు (2004 ఎన్నికలు)
93. బియ్యంధర నిలకడగా ఉండి పెరుగుతుంది. తగ్గుతుందన్న ఆశ నిరాశ అవుతుంది.
94. విలువలేని చదువులకు-ధనరాశులు గుమ్మరించాల్సిన రోజులు దాపురించాయి.
95. సామాన్యజనులు ఆశలే మోసగాళ్లకు సోపానాలు - అవినీతిపరులకు ప్రోత్సాహకాలు.
96. వింధ్య పర్వత ప్రాంతములు చలిస్తాయి. మధ్యప్రదేశ్‌కు యమకంటక కాలం.
97. మహనీయుల బోధనలు ఆచరణ సాధ్యం కావచ్చు. మహిమలు ఆచరణ సాధ్యం కాదు.

98. మంచి నక్షత్రాలలో అందరూ మంచివాళ్లే పుట్టరు. శాంతి నక్షత్రాలు-చెడు నక్షత్రాలు కాదు.
99 యోగాసనాలు, ఆయుర్వేదం-ఆరోగ్యంపై శ్రద్ధ ప్రజల్లో అధికం అవుతుంది.
100. కొత్త స్వామీజీలు వెలుస్తారు. కొంగ్రొత్త విషయాలు చెబుతారు (ధనవంతులకు మాత్రమే)
101. హింసాత్మక చర్యలు-పట్టపగలు దోపిడీలు
102. శాంతి భద్రతల ఉనికి ప్రశ్నగా మారుతుంది (2004-అత్యధికం).
103. నకిలీ నగలు-రెండు విధాలుగా శ్రేయస్కరం.
104. బంగారు నగలు-నాలుగు విధాలుగా ఇబ్బందికరం.
105. 'గంధం' వాసనే మనకు - 'చల్లదనం' విదేశాలకు. అడవి దొంగల పుణ్యం-అధికారుల పాపం.
106. దండకారణ్యాలు చిట్టడవులయ్యాయి. ఈ సంవత్సరం మైదానాలు అవుతాయి. ఎడారులు కాకుండా జాగ్రత్తపడాలి.
107. పర్షియా దేశం, గాంధార దేశం భూకంపాల వల్ల తీవ్రంగా నష్టపోయే స్థితి సంభవం (ఇరాన్, ఇరాక్, కాందహార్, ఉత్తరసౌదీ ప్రాంతము)
108. పర్షియాదేశానికి - ప్రతికూల సంఘటనలు గత 50 సంవత్సరములు కన్నా అధికం. (పర్షియన్ గల్ఫ్)
109. శ్రీమతి ప్రియాంక గాంధీ ఆమె సోదరుడు రాహూల్ గాంధీ రాజకీయ రంగ ప్రవేశం.
110. రైలు, విమాన ప్రయాణాలు సాహసకృత్యాలతో సమానము. (ప్రాణం దక్కడమే అవార్డు)
111. అనారోగ్యకర పానీయాలు యధాతథంగా కొనసాగుతాయి. నూతన రూపురేఖలు-కొత్త భాష్యాలు అదనపు ఆకర్షణ.
112. వైద్యసంబంధిత విషయాలు, వైద్యకళాశాలల మారణహోమాలు.
113. ప్రధాన చర్చనీయాంశాలు-ప్రజల తిరుగుబాటు.
114. దొంగ స్వామీజీలు-దొంగ బాబాలస్వైరవిహారం.
115. నకిలీ బంగారం-అసలుగా అధికారికంగా చలామణీ.
116. వలసలకు మూడో అధ్యాయం ప్రారంభం.
117. సంపన్నులు కూడా కట్టలేని పన్నుల భారం. జనులకు ప్రాణసంకటం.
118. కృష్ణా-గుంటూరు జిల్లాలలో అశాంతి, వర్గ పోరాటాలు.
119. ఎన్.డి.ఎ. కూటమినుండి డి.యమ్.కె. విడిపోతుందని గతంలో చెప్పిన ఫలితంలో మార్పు లేదు.
120. రాబోయే ఎన్నికల్లో రీ పోలింగ్‌లే కీలకం.
121. స్విస్‌బ్యాంకు ఖాతాలు బహిరంగమయితే బ్రహ్మాండం బద్దలవుతుంది.
122. వాహనాల వ్యాపారం కన్నా విడిభాగాల వ్యాపారం వృద్ధి చెందుతుంది.
123. భూములు, స్థలాలు ఇప్పటివరకు కొనుగోలు చేసి దాచినవారు, కలిగియున్నవారు అదృష్టవంతులు.
124. అత్యంత ధనవంతులు-లేక అదృష్టవంతులు మాత్రమే 2004లో భూములు పొలాలు కొనుగోలు చేయగలరు. సామాన్యులు ఆశలు పూర్తిగా వదులు కోవచ్చు.
125. మే-జూన్ నెలలు పాకిస్థాన్ దేశానికి-ఆ దేశ అధ్యక్షుడు పర్వేజ్ ముషార్రఫ్‌కు ప్రతికూల - కంటకకాలం. భూ చలనం-నష్టం.
126. పౌల్ట్రీ రంగానికి పరీక్షా కాలం-కోడి గుడ్లకు గడ్డుకాలం (కొద్ది రోజులు)
127. దోపిడీ దొంగల వీర విహారం. ప్రజలకు పెనుసంకటం (జంట నగరాలు అగ్ర స్థానం).
128. 2004లో 4 గ్రహణాలు, రెండు తుఫానులను ఆంధ్ర, కళింగ, ద్రవిడ, తమిళ దేశములు ఎదుర్కోవాలి. పశ్చిమ బెంగాల్ పునర్నిర్మాణ, సహాయ చర్యలకు అగ్రస్థానంలో నిలుస్తుంది.
129. కాశ్మీర్ సమస్య తాత్కాలికంగా ఓ కొలిక్కి వస్తుంది.

130. ఆంధ్రప్రదేశ్‌లో భూగర్భ సంపదలు రాష్ట్రానికి అరుదైన వరం.
131. పురాతత్వ సంపద సముద్రాలు దాటిపోతుంది.
132. పర్షియాదేశం (సౌదీ-ఇరాక్ ప్రాంతాలు) కొల్లగొట్టబడతాయి. స్థానిక జనులు తిరుగుబాటు చేస్తారు.
133. అమెరికా పోలీస్ పెత్తనం-దొంగతనానికేనని ఋజువవుతుంది.
134. అన్నీ తెలిసి ఏమీ చేయలేని అన్న-కోఫీ అన్న"నే" (కోఫీ అన్నన్)
135. మధ్యభారతంలో అతి పురాతన దేవాలయం బయల్పడి నమ్మకాలకు సాక్ష్యాలు, ఆధ్యాత్మిక ప్రియులకు సంతోష సంబరాలు కలుగజేస్తుంది.
136. తిరుగు టపాలో రొయ్యలు, చేపలు, కోడిగుడ్లు (ఎగుమతులలో అపశృతి)
137. పత్తి, మిర్చి, కందులు, పొగాకు (పంటలకు) ధర పలుకుతుంది.
138. సెల్‌ఫోన్ బిల్లులు - పర్వతాలు-కొండలు-సమాచార వ్యవస్థ సామాన్యుల జేబులు ఊడుస్తుంది.
139. 2004 మే నుండి గుజరాత్‌లో సెగలు పొగలు-ఎసరు ఏప్రియల్‌లో ప్రారంభం- సూర్యగ్రహణ దోషం.
140. పుణ్యనదులకు పాపకాలం దాపురించింది.
141. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇరాక్‌లో జననష్టం.
142. స్విస్‌బ్యాంకు మూతబడితే చాలా దేశాలు వృద్ధి చెందుతాయి.
143. ప్రపంచబ్యాంకుకు కట్టేది లేదు. స్విస్‌బ్యాంకు నుండి తెచ్చుకునేది లేదు (ప్రపంచం)
144. రాజుల సొమ్ము రాళ్ళపాలు - ఆయిల్ నిక్షేపాలు అగ్నిపాలు.
145. బాగ్దాద్ పునర్నిర్మాణము - తాబేలు నడక.
146. దేశంలో నదుల అనుసంధానం జరుగుతుంది (కాగితాలమీద).
147. హామీలంటే-అమలు కానివి-మరిచిపోయేవి (యుగధర్మం)
148. పేదప్రజల సేవకు-భూస్వాములు-సంపన్నులు సిద్ధం.
149. మేకలు కసాయివాళ్ళనే నమ్ముతాయి.
150. మద్యం కోసం రక్తదానం (అమ్మకం) పుణ్యమా, కలియుగ పురుషార్థమా?
151. అశ్లీలం-అసభ్యం-వక్రభాష్యం, హేళన-వినోదంలో ప్రధాన భాగం సమ సమాజ భవిష్యత్తు అగాధం.
152. సందేశం-ఉపన్యాసాలు-సత్‌బోధనలు-చేయడానికి స్థాయి నిజాయితీలతో పని లేదు. మైకుంటే చాలు.
153. సమన్యాయం-సంపూర్ణంగా సమాధి. నేరం చేసిన వాళ్ళందరికీ శిక్షపడదు. (ప్ర॥ పం॥ తి॥లో)
154. శిక్ష అనుభవిస్తున్న వాళ్ళంతా నేరస్థులు కాకపోవచ్చు.
155. అన్నానికి-నోటికి మధ్య తుఫానులు ప్రకృతి ధర్మం తప్పిందా/పాపం పెరిగిందా?
156. కుజగ్రహ అనుకూలతవల్ల ఐ.టి. రంగానికి పురోగమనం దక్షిణ భారతానికి సముచిత స్థానం. శ్రీ కర్జాయ్ ఆఫ్ఘనిస్థాన్‌లో అధికారం చేజిక్కించుకుంటారు.
157. అమెరికా, ఇంగ్లాండ్ దేశాల ఆర్థికస్థితి వెనుకంజ (మరమ్మత్తులు తప్పవు).
158. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఉమాభారతి, రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధర రాజే త్వరితగతిన ప్రాభవాన్ని పలుకుబడిని కోల్పోతారు.
159. లల్లూప్రసాద్ యాదవ్ గ్రహస్థితి అనుకూలంగా ఉంది.
160. 300 సీట్లు సాధించాలనే బిజెపి లక్ష్యం-అందని ద్రాక్షపండ్లే.
160. గుంటూరు-కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలలో తరచూ శాంతి భద్రతల సమస్యలు - కర్ఫ్యూ-144 సెక్షన్ అమలు.
161. జార్జిఫెర్నాండజ్ నిర్ణయాలు. యన్.డి.ఎ. కూటమిలో పెను తుఫాను ముఖ్యపార్టీ లతో మిత్రభేదం.
162. కృషి చేసిన వాళ్ళకు శ్రమ దక్కుతుంది. పైరసీలు చేసిన వాళ్ళకు ఫలితం

దక్కు తుంది. (యుగధర్మం).

163. నేపాల్‌లో ప్రజా ఉద్యమాలు అధికం.

164. ఆర్థిక బంధము-బంధుత్వం కన్నా బలమైనది.

165. ధనబలం లేని స్నేహం నీటిబుడగ వంటిది.

166. డబ్బులేని పైరసీలు-నీళ్ళులేని బావులు (నూతులు) ఒక్కటే - (పనికాదు-నీళ్ళురావు).

167. అంతుచిక్కని అంతరిక్ష పరిశోధనలు-ధనం ఆకాశంపాలు అమెరికా-చైనా. (విశేషం)

168. జలదిక్ బంధనంలో జర్మనీ. విమర్శల హోరులో పోరు తప్పని ప్రధాని ష్రోడర్.

169. భారత్ ఇజ్రాయిల్ సంబంధాలు మరింత మెరుగు.

170. ఆర్థికస్థితి, బ్యాంకుల స్థితి బాగాలేదు. స్టాక్ ఎక్సైంజ్ బాగాలేదు.

171. న్యాయమూర్తులు కూడా తీవ్ర అపఖ్యాతికి కారణం అవుతారు. (2004 అమెరికా)

172. దేశంలో కాకుల్నికొట్టి - విదేశాలలో గద్దలకు పెడుతున్నారు. (నడుస్తున్న చరిత్ర)

173. రాహుగ్రహ ప్రతికూల ప్రభావంవల్ల ఇండోనేషియా హాహాకారాలతో దద్దరిల్లుతుంది-జననష్టం- ధననష్టం.

174. వాతావరణ సమతుల్యతకు విఘాతం-అవరోధాలు-అధికం కానున్నాయి.

175. ఎన్నికల్లో గెలవడానికి నోరు చాలు. (లల్లూ ప్రసాద్)

176. బిజెపికి-మిత్రపార్టీలతో అసంతృప్తి-శల్యసారధ్యానికి నాంది.

177. ప్రభుత్వోద్యోగుల స్వేచ్ఛకు సంకెళ్ళు - సైనిక క్రమశిక్షణ తప్పదు.

178. బంగ్లాదేశ్‌లో రాజకీయ, రాజ్యాంగ సంక్షోభం-వేలాది గ్రామాలు జలదిగ్బంధనం.

179. అగ్రరాజ్యాలకు పాఠాలు నేర్వనున్న “భూటాన్”.

180. గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి పట్టణాల గణనీయ అభివృద్ధి, స్వంత ఇళ్ళు, స్థలాలు ఉన్నవాళ్ళు అత్యంత అదృష్ట వంతులుగా లెక్కింపబడే కాలం అతి సమీపంలో ఉంది. ప్రస్తుత స్థితికన్నా పదిరెట్లు అభివృద్ధి - 50 రెట్లు విలువ పెరుగుతుంది.

181. ప్రేమ వివాహాలు-ఎగతాళి పంచాయితీలు అవుతాయి (99.9%)

182. నకిలీ పుస్తకాల ముద్రణ-మరో కుంభకోణం అవుతుంది.

183. సెల్‌ఫోన్స్ వల్ల వచ్చే అనర్థాలు-అనారోగ్యాలు బైటపడతాయి. కొన్ని మార్పులు - చేర్పులు సంభవం.

184. అభివృద్ధి పథంలో దూసుకుపోనున్న న్యూజిలాండ్.

185. కారుబాంబులు, మానవబాంబులతో దద్దరిల్లనున్న కాబూల్ - కాందహార్ - ఇస్లామా బాద్-కరాచీ-మన దేశంలో కూడా.

186. నీటి ధర పెరుగుదల. లీటరు 20 రూ॥లు. (కలిపాపం పరాకాష్ట)

187. భారతదేశంలో ఎన్నడూ లేని చలి మంచు పొగలు.

188. ప్రాంతాల వాతావరణంలో పెను మార్పులు సంభవం.

189. ప్రకృతి వైపరీత్యం వల్ల అధిక జననష్టం (భారత్/జులై).

190. జలవివాదాలు, జలగండాలు (పడవ ప్రమాదాలు) జల భీభత్సాల వల్ల ఈ సంవత్సరం కూడా సంకట పరిస్థితులు తప్పవు. (గత సంవత్సరం చెప్పిన జోస్యంలో మార్పు లేదు.)

191. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో పనితీరు అనుమానమే. నీళ్ళు లేకపోతే చేసే పని ఏముంటుంది?

192. పైకెగిరి కిందకు సమాచారం ఇవ్వని అంతరిక్ష నౌకలు. సమాచారం ప్రశ్నార్థకం?

193. అంతర్జాతీయ, జాతీయ నేరగాళ్ళకు ఆంధ్రప్రదేశ్ అడ్డా.

194. కేబుల్ వార్స్-కురుక్షేత్రాన్ని మరిపిస్తాయి.
195. ఇండోనేషియా, చండీఘర్, సౌరాష్ట్ర, విదర్భ మహారాష్ట్రలలో భూకంపం.
196. ఇరాక్ పునర్నిర్మాణం-ప్రజా ప్రభుత్వం ఏర్పడుట-మాటల్లోనే.
197. జాతీయభద్రతలో తలమునకలు కానున్న అమెరికా మిలట్రీ.
198. విద్యాలయాలకు-చిన్నపిలలకు-తీవ్రవాదులవల్ల ముప్ప (మనదేశం కాదు)
199. ఫిలిప్పీన్ దీవులలోని-మనీలాకు పొంచియున్న మిలటరీ ముప్ప. అధ్యక్షునిపై ప్రజా వ్యతిరేకత.
200. ఈ సంవత్సరం అగ్ని ప్రమాదాలు, విద్రోహ చర్యలు అధికం.
201. ఆంధ్రా సచిన్‌గా అంబటి తిరుపతిరాయుడికి మంచి ఖ్యాతి.
202. శ్రీలంక అశాంతి అనిశ్చిత స్థితి. కుమారతుంగ ప్రస్తుత అధ్యక్షురాలి వలన సంభవం. (జననష్టం)
203. బంగారం తయారు చేయాలన్న ఆలోచన, కృషి మంచిది కాదు. తయారయ్యేవి మసిబొగ్గులు మాత్రమే. వేమన శతకాలు బంగారం కంటే విలువైనవి.
204. నిధులు-నిక్షేపాల కోసం తవ్వకాలు, బలులు. ఎన్నటికీ ఫలించని సత్‌ఫలితాలు ఇవ్వని పనులు.
205. విజ్ఞానం "నిధి"-అదృష్టం-"నిక్షేపం"-ఇది గ్రహించడం వివేకం.
206. కొబ్బరి చెట్టు-తాడిచెట్టు కంటే ఎత్తు.
207. నిలకడ లేనివి బియ్యం-నీళ్ళు పల్లమెరుగు ధర ఎత్తు కెదుగు.
208. ప్రపంచీకరణ గ్లోబలైజేషన్‌కు తిరోగమన కాలము.
209. ఖమ్మం-నల్లగొండ, కరీంనగర్ జిల్లాలకు ప్రత్యేక సహాయ పునరావాస చర్యలు అవసరం అవుతాయి.
210. తులసీ వనాలు వృద్ధి చెందుతాయి సువర్ణకాలం.
211. ఊహించిన చలన చిత్రాల విజయం పదిశాతం ఊహించని వాటి విజయం పదిహేను శాతం మొత్తం 25% విజయాలు (2004)
212.యుద్ధం వేరు-వీరులుచేసేది యుద్ధం దురాక్రమణ వేరు-అవకాశవాదులు చేసేది.
213. డబ్బు లేని బీదవాళ్ళు బతకడం అనవసరం స్పష్టంగా చెబుతున్న
214. వైద్యులు-వైద్యవిధానం అర్థం అయినవాళ్ళు అదృష్టవంతులు అర్థంకాని వాళ్ళు అమాయకులు (5సం॥ల క్రితం చెప్పిన ఈ ఫలితం నిజం అవుతున్నందుకు విచారిస్తున్నాను.)
215. వాహనాలు కొనే వాళ్ళు లేక దిక్కుతోచని స్థితి (భవిష్యత్ భారతం)
216. జాతకాన్ని బట్టి వాస్తు - వాస్తును బట్టి జాతకం ఉండదు.
217. జన్మలగ్నం ప్రధానమైనది లగ్నంకోటి ఫలం భవేతే.
218. నక్షత్రం శతబలం నక్షత్రం 100 భాగలు బలమైనది లగ్నం కోటిభాగలు బలమైనది.
219. బ్లాక్ మార్కెట్, స్మగ్లింగ్, ఆర్థిక నేరాలు కుదిపివేస్తాయి కొత్తచట్టల అమలు చేయాల్సిన స్థితి (భారత్-ఇంగ్లండ్)
220. బ్యాంకుల్లో వడ్డీ రాదు-ప్రయివేట్ బ్యాంకుల్లో "అసలు రాదు".
221. సామాన్యుకి జీవితం కష్టార్జితం దాచుకునే దానికి కూడా వీలులేని దౌర్భాగ్యం (2004 మరింత అధికం) గత సం॥చెప్పిన ఈ ఫలితంలో మార్పులేదు.
222. అయోధ్య, బోఫార్స్ పాతపాటలను శృతి చేయనున్న బి.జె.పి. (శృతి తప్పుతుంది)
223. అవినీతి పిశాచాల స్మశానం స్విస్ బ్యాంకు.
224. ఇది భూకంపాల సంవత్సరం భూసూక్తిం పఠించాలి.
225. షేర్‌మార్కెట్ అర్థిక సంస్థలు వెనుకంజ న్యాయమూర్తుల చర్యలు ప్రపంచానికిదిక్ భ్రాంతి (అమెరికా).
226. ఆఫ్గనిస్థాన్‌లో కర్జాయ్ ఎన్నికవుతారు.
227. రాహుగ్రహ దుష్ ప్రభావం వల్ల ఇండోనేషియాలో హాహాకారాలు జననష్టం, ధన నష్టం (భూకంపం ప్రధానం)

228. రాజకీయాల్లో తెలంగాణా రాష్ట్ర సమితి కీలక పాత్ర
229. లిటిగేషన్ చిట్కాలు పనిచేయవు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి జనతా పార్టీ (తమిళనాడు)
230. సొంత గూటికి శరద్‌పవార్. మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు అదనపు బలం.
231. ప్రింటింగ్, స్టేషనరీ, రంగులు, వార్నిష్, సున్నం ఇటికరాళ్ళు కొండరాళ్ళు, కలప, ఇనుము ధరలు పెరుగుతాయి.
232. వాహనాలు జనులను మోసాయి. ఇకనుంచి జనులు వాహనాల్ని మోయాల్సిన స్థితి-సంభవం
233. బిజెపిలో అంతర్గ విభేదాలు బహిర్గతం
234.బిజెపి రథయాత్ర పునఃప్రారంభం-ఈ సారథి చక్రాలు వెనుకకు నడుస్తాయి.
235. ఎన్.డి.ఎ కూటిమికి ప్రయోజనం లేని బరువు జార్జిఫెర్నండెజ్ 2004 లో మళ్ళి బుజువతుంది)
236. థాయ్‌లాండ్ ఆర్థికస్థితి వెనుకంజ
237. వాతావరణ వివరాలు-వాతావరణ కేంద్రముల పరువు తీస్తాయి.
238. మహాజన్ బి.జెపికి మహాతల నొప్పి
239. రిగ్గింగ్ రిపోలింగ్‌లు అత్యంత ప్రధాన పాత్ర వహిస్తాయి
240. నిత్యావసర వస్తుల బ్లాక్ మార్కెటింగ్ ఊహించని ఇబ్బందులకు గురిచేస్తుంది.
241. కోడిగుడ్డు అది లాభంరాని బడ్డు (గత సం॥చెప్పిన జోస్యంలో మార్పులేదు)
242. అగ్ని పర్వతాలు విస్ఫోటనం చెందుతాయి. వ్యాపార నష్టం ధన నష్టం అధికంగా ఉంటుంది. అగ్ని పర్వతాల నుండి వెలువడిన జ్వాలలకు కొన్ని రోజులు సూర్యుడు కనిపించడు వందల కిలోమీటర్ల దూరం వేడి వ్యాపించి వంటచేసు కొనటానికి పొయ్యి వెలిగించనవసరం లేని స్థితి కలుగుతుంది. (భరత ఖండం కాదు)
243. ఎన్‌డిఎ కూటమిలో ఐకమత్యం లోపిస్తుంది కొన్ని పార్టీలు విడిపోతాయి కొన్ని కలుస్తాయి కొన్ని పార్టీలు అంతర్గతంగా ఇబ్బందులు కలుగ చేస్తాయి.
244. ప్రాధాన్యత పెంచుకోక పోయినా పెరుగుతుంది. (శ్రీ పివి నరసింహరావు)
245. జన్మ జాతకంలో కుబేర యోగం (ధనయోగం) లేకపోయినా ఇబ్బంది లేదు అవినీతి యోగం ఉంటే చాలు
246. శ్రీలంకలో కొత్త కాష్టం (మతఘర్షణలు)
247. కారు ప్రమాదంలో ప్రముఖ నటుని దుర్మరణం 2004-2005
248. వేరుశనగ-తైలంరాని విత్తనము డబ్బు రాని సేద్యము
249. రంగురాళ్ళ గుట్టల నెనుక రాజకీయ అదృశ్యరూపాలు బహిర్గతం
250. ప్రచార మాధ్యమాలు మరిన్ని అధికం.
251. పంచాంగం వాయిదావేయకుండా చదవండి మూడు గంటలు సమయం వెచ్చిస్తే సంవత్సరంలో కనీసం నాలుగు విషయాలైనా ఉపయోగ పడతాయి.
252. పొత్తులతో గట్టెక్కనున్న కాంగ్రెస్
253. బంగారం ధర అంతరిక్షంలో-వ్యాపారులకు కొనుగోలుదార్లకు ఇద్దరికే ఆశాభంగం.
254. పుట్టిన తిథి ఉన్నరోజుననాడు మంగళవారం వారు క్షురకర్మ చేయించిన బ్రహ్మలిఖిత ఆయుః ప్రమాణములో ఎనిమిది నెలలు తరిగి పోతుంది ఇది బ్రహ్మశాసనా-అనువర్తిత ధర్మశాస్త్రము
255. మంత్రధారణ లేని యంత్రములు ప్రాణం లేని కళేబరాల వంటివి.
256. రాగిరేకులన్నీ యంత్రాలు కావు
257. క్షుర కర్మ శనివారం ఒక నెల ఆయుక్షీణం
258. ఆదివారం ఒక రోజు.
259. బుధవారం అయిదు మాసాలు ఆయుర్వృద్ధి

260. సోమవారం పదిమాసాలు ఆయుర్ వృద్ధి
261. గురువారము పది మాసాలు ఆయుర్వృద్ధి
262. శుక్రవారం పదకొండు మాసాలు ఆయుర్ వృద్ధి
263. అయినా శుక్రవారం క్షర కర్మ వద్దు శుభప్రదం కాదు
264. ఈ సూత్రాలు సాధారణ జీవితంలో వర్తిస్తాయి. పుణ్యక్షేత్రాలలో వర్తించదు మ్రొక్కుబడులకు వర్తించదు.
265. కుజ, కేతువుల కలయిక మంచి యోగం సిద్ధపురుషయోగం
266. వధూవరుల నక్షత్రాలు దీర్ఘాయు నక్షత్రములయిన ఇద్దరికే శ్రేయస్కరం
267. దీర్ఘాయు నక్షత్రంలో జన్మించిన-కన్యను వివాహమాడిన ప్రాణగండం తొలగి ఆయుర్భావం పెరుగుతుంది. మాంగల్యబల లక్షణాలలో ఒకటి (వృద్ధ వరులకు కాదు వర్తించదు)
268. మాంగల్య స్థానాధి పతి శుభానర్గళలో నున్న సుమంగళీ యోగము.
269. అష్టమ కర్మస్థానాధిపతులైన గ్రహములు బలవంతులై, చతుర్థాధిపతి బలహీనుడై సుమంగళిగా మరణప్రాప్తి.
270. లగ్న-సప్తమాధిపతులు బలవంతులైన అన్యోన్య దాంపత్యము.
271. అష్టమ, సప్తమ దశమలగ్నచతుర్థాధి పతులైన గ్రహములు బలవంతులైన దీర్ఘసుమంగళి-సువాసినీ మరణప్రాప్తి
272. సువాసినీ పూజలు చేయండి-శుభప్రదమైన ఫలితాలు నిశ్చయమండి.
273. తప్పుడు వ్యాపారాలు చేసి నష్ట పోవడానికి తృతీయాధి పతికారణం
274. తప్పుడు వ్యాపారాలుచేసి లాభం గడించడానికి పంచమాధి పతి కారకుడు.
275. న్యాయమూర్తి పదవికి బృహస్పతి-న్యాయవాద వృత్తికి కుజుడు కారకుడు
276. స్త్రీ సంబంధమైన నీచమైన ఆరో పణలకు షష్ఠాధి పతికారణం
277. ప్రేమ స్త్రీ సంబంధిత అనుకూల విషయాలకు సప్తమధిపతి, పంచమాధి పతికారకులు
278. కష్టపడి పనిచేసి ఫలితం కొరకు ఎదురుచూడడం శనివల్ల కలుగుతుంది.
279. పనిచేయకుండా అనుకూలఫలితాల కొరకు ఎదురుచూసే తత్వం రాహువు వల్ల కలుగుతుంది.
280. జాతకంలో కనిపిస్తున్న గ్రహబలంలో నిజంగా ఉపయోగ పడేది ఎంత అది నిర్ణయించేది భావచక్రం
281. జాతకంలో ఉన్న గ్రహస్థితిని బట్టి జాతకుడు అతని సంబధీకులు ఎంతకాలం భోగభాగ్యాలు అనుభవిస్తారో తేల్చేది షోడశాంశ చక్రము.
282. గ్రహబలం పూర్వజన్మ కృతం ప్రకారం ఎంతవరకు మంచి ఫలితాలుచెడ్డ ఫలితాలు ఉంటాయో తెలియజెప్పేది.
283. సన్మానాలు జరగడానికి భాగ్యాధి పతికారణం
284. సన్యాసులుగా ప్రచారం చేయించుకునే తత్వానికి లగ్నాధి పతికారకుడు
285. మేధావిగా ప్రచారం రావడానికి చంద్రుడు కారకుడు
286. నిజమైన మేధస్సు, విజ్ఞానం గురుశుక్రుల వల్ల కలుగుతుంది.
287. అవసరం లేని ప్రతివిషయానికీ అబద్ధం అడేతత్వం అష్టమాధిపతి వల్ల కలుగుతుంది.
288. ఎంతో అవసరమైతే తప్ప అబద్ధం ఆడే మనస్తత్వం శని వల్ల కలుగుతుంది.
289. అమ్మాయి పెళ్లికి నచ్చక పోవడం అనేక సంబంధాలు చూడడం శుక్రునివల్ల కలుగుతుంది.
290. ఏ అమ్మాయి అయినా నచ్చే తత్వం రాహువు వల్ల కలుగుతుంది.
291. సన్యాసయోగానికి కేతువుకారకుడు
292. దొంగ సన్యాస యోగానికి దశమాధి పతికారకుడు
293. న్యాయబద్ధమైన రాజకీయ అధికారం, ప్రజామద్ధతు శని వల్లనే కలుగుతుంది.
294. అ ప్రజాస్వామ్య రాజకీయాధికారానికి కుజరాహువులు కారకులు.
295. అంతరిక్ష నౌకలకు కేతువు కారకుడు

296. జలాంతర గ్రాములకు రాహువు కారకుడు
297. ఎయిర్ హోస్టెస్ ఉద్యోగానికి చంద్ర-కుజ-రాహువులు కారకులు ప్రధానగ్రహం-చంద్రుడు.
298. ఉన్నత పోలీస్ అధికారి కావడానికి-కుజుడు కారకుడు.
299. చిన్నపోలీస్ అధికారి కావాడనికీ కుజుడే కారకుడు.
300. కలెక్టర్ కావాడానికి శుక్ర-రాహువులు కారకులు
301. అటవీశాఖాధికారి కావాడానికి శని కారకుడు
302. ఇన్‌కమ్‌టాక్స్ అధికారి కావాడానికి రవికారకుడు
303. వాణిజ్య పన్నుల అధికారి కావాడానికి బుధుడు కారకుడు
304. ప్రాధాన్యత లేని పదవులకు గురు రాహువులు కారకులు
305. ఇంజనీర్ కావడానికి కుజ ఇంద్ర గ్రహములు కారకులు
306. ట్రాన్స్‌పోర్ట్ అధికారి కావడానికి చంద్ర కుజులు కారకులు
307. వ్యసనాలకు శుక్రుడు-కారకుడు. వ్యసనాల భ్రష్టుపట్టడానికి, నీచ వ్యసనాలకు రాహు కేతువులు కారకులు.
308. మెరిసేదంతా బంగారం కాదు - గమనిస్తే మేలు.
309. ఆలస్య వివాహానికి లగ్నకాల సర్పదోషం కారణం.
310. సప్తమకాల సర్పదోషం కారణం
311. మధుమేహ వ్యాధికి రాహువు కారకుడు
312. రక్తపోటుకు కుజుడు కారకుడు
313. రక్తంలో మధుమేహానికి గురువు కారకుడు
314. క్యాన్సర్‌లో (ఓ భాగానికి) రవి కారకుడు (రాచపుండు)
315. మితాహారానికి శనికేతువులు కారణం
316. అమిత భోజనానికి బుధ రాహువులు కారణం
317. తీపి పదార్థాల పట్ల (స్వీట్స్) ఇష్టం గురువు వల్ల కలుగుతుంది.
318. పండ్లరసాల పట్ల ఇష్టానికి కారణం శుక్రుని వల్ల కలుగుతుంది.
319. నూనెపదార్థాలు, కారపురుచి, వగరు, పదార్థాల పట్ల ఇష్టత శని వల్ల కలుగుతుంది.
320. పండ్లు, ప్రకృతి సిద్ధమైన ఆరోగ్యపదార్థాలు, ఖరీదైన మద్యం పట్ల ఇష్టత శుక్ర, ఇంద్రగ్రహముల వలన ఏర్పడుతుంది.
321. పొగత్రాగడం పట్ల ఇష్టతకు రాహువు కారకుడు
322. గంజాయి, పాన్‌పరాగ్, మాదకద్రవ్యాల అలవాట్లుకు కేతువు కారకుడు
323. గంజాయి, మాదకద్రవ్యాల ఎగుంమతికి, వ్యాపారానికి రాహువు కారకుడు.
324. డాక్కుమెంట్స్ నకిలీ పత్రల మోసానికి బుధుడు కారకుడు
325. శ్రీ రాజీవ్‌గాంధీ తరహాలోనే మరోముఖ్యనాయకుడు జన సమూహంలో మరణించుట సంభవం
326. ఇంటిదారిలో ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయిక్.
327. ఎన్నికలలో అతి ఆశనిరాశ అవుతుంది - బిజెపి కూటమి (మహారాష్ట్ర)
328. పురుగుమందులు - చీడపీడలకు చిరుతిండి.
329. మత సంబంధమైన నాయకులు అధికం అవుతారు
330. సమస్యలు లేని చోట సమస్యలు సృషించడానికి మతం ఆయుధం అవుతుంది.
331. అద్దెకార్ల యజమానులకు కొంత కాలం నిరాశాజనకం
332. లాభాలు గణనీయంగా తగ్గుదల.
333. బ్రిటన్ ప్రధానా మంత్రి శ్రీ టోనీబ్లెయర్ గ్రహస్థితి 2004 ఫిబ్రవరి తదుపరి బాగాలేదు. అధికారం కోల్పోతారు సొంతగూటికి చేరనున్న శరద్‌పవార్ గతసం॥ చెప్పిన జోస్యంలో మార్పులేదు.
334. ఎవరు బాగున్నా ఓర్చలేని అమెరికా.
335. నకిలీ నాణాల-ముందు-అసలు నాణాల సిగ్గుబోతుంది.